# అడల్ట్స్ ఓన్లీ కథ



A

# ఈ వర్షం సాక్షిగా...

మధ్యాహ్నం పన్నెండు గంటల వేళ డోర్‌బెల్ మోగితే వెళ్ళి తలుపు తెరిచింది వర్ష. ''కొరియర్ మేడమ్'' అంటూ ఒక వ్యక్తి నిలబడి ఉన్నాడు. అతను చూపించిన 'పీవోడీ', స్లిప్ మీద సంతకం చేసి కవర్ అందుకుంది. ఎవరి దగ్గర్నుండై ఉంటుందో ననుకుంటూ తిరిగి తలుపుమూసి సోఫాలో కూర్చుని దాన్ని తెరచింది.

''హాయ్ స్వీట్ హార్ట్!

ఉదయం పదిగంటలకు నీ గులాబీ బుగ్గల్ని ముద్దాడి ఇంటినుండి ఆఫీస్‌కి వచ్చానా- ఓ గంట గడిచేప్పటికల్లా మనసు నీ గురించి ఆలోచించడం మొదలుపెట్టింది. (అంటే ఈ గంటసేపూ అది అస్సలు నీ గురించి ఆలోచించలేదని కాదు) ఇలా నా మనసు నీ గురించి ఆలోచించడం (ప్లస్ శరీరం నీకోసం తపించడం) నాకొక అబ్సెషన్ ఐపోయిందని నీకు తెల్సు. ఇదొక 'ఎన్నటికీ తీరేది కాని దాహం' గా కూడా మారిపోయింది. కొద్దిపాటి ఆఫీస్ టైంని ఖర్చు చేస్తూ నీకిది రాస్తున్నాను.

ఇంట్లో ఏం చేస్తున్నావ్ నువ్విప్పుడు? రాత్రి మనమాలపించిన సంగమగీతికల జ్ఞాపకాల్లో తడవడం కాకుండా ఏం చేస్తున్నావ్ అని నా ఉద్దేశ్యం. సాయంత్రం వంటకి వాడబోయే కూరగాయల్ని క్లీన్ చేసుకున్నానని చెప్పకు. నాకిప్పుడేం చేయాలనిపిస్తోందో చెప్పనా? అర్జంటుగా 'యాభై లక్షల సూక్ష్మజీవుల్ని నీకు సరఫరా' చేయాలనిపిస్తోంది! 'దూరవిద్య'లాగా అది ఇక్కడ నుండి సాధ్యపడదు కాబట్టి సాయంత్రం త్వరగా వొచ్చేస్తాను. సాయంత్రం దాకా ఆగే సహనం కూడా ఉన్నట్టు లేదు. పోనీ, ఆఫీస్‌కి లీవ్ పడేసి వచ్చి, ఆ 'పని'లో పడిపోనా?

అమీ తుమాకే భల్లో బాషీ!


నీ

తరుణ్.

పి.యస్: ఎంత తీయనిదైనా, ఫ్రెంచ్‌కిస్‌లో యాభై లక్షల సూక్ష్మజీవులు ఒకరి నుండి ఒకరికి సరఫరా అవుతాయట!

బెంగాలీభాషలో అయ్ లవ్ యుని 'అమీ తుమాకే భల్లో బాషీ' అంటారు!''

ఆ లేఖ చదివిన వర్ష పెదవులపైన చిరునవ్వు కదిలింది. వర్ష-తరుణ్‌ల వివాహమై నాలుగేళ్ళయింది. పెళ్ళైన కొత్తల్లో ప్రతి భర్తా, భార్యతో



**గుమ్మడి రవీంద్రనాథ్**

## శృంగార కథల పోటీలో రెండో బహుమతి అందుకున్న రచన

చాలా ఇష్టంగా ఉండటం సాధారణం. కానీ రోజులు గడిచేకొద్దీ ఆ ఇష్టం పలుచనైపోవడం ఇంకా ఎక్కువ సాధారణం! కానీ నాలుగేళ్ళైనా తరుణ్‌కి, వర్ష పట్ల ఉన్న ప్రేమ రవ్వంతైనా తరగలేదు. తరక్కపోగా, దినదిన ప్రవర్ధమానంలా కూడా కాక, నిమిష నిమిష ప్రవర్ధమానమౌతోంది! నిజానికి భర్త అలా ఉన్నందుకు, ఏ భార్యయినా చాలా సంతోషించాలి. కానీ వర్షకు అదే ఓ 'సమస్యగా' పరిణమించింది!!

తరుణ్‌ను ప్రేమించి పెళ్ళి చేసుకుంది వర్ష. ఐదేళ్ళ క్రిందటి ప్రేమకథ అది!

ఓ వారపత్రికలో నిర్వహించిన కథల పోటీలో ప్రథమ బహుమతి పొందిన కథ 'కానుక'ను చదివి బాగా ఇంప్రెస్ అయింది వర్ష. ఎప్పుడూ ఏ రచయితకీ రాయని తను ఆ కానుక రచయితకి ఓ చిన్న లేఖ రాసింది. ఓ అమ్మాయి రాస్తున్నట్టుగా కాక, 'చలపతిరావు' అనే పేరుతో అబ్బాయి రాసినట్టుగా రాసింది. దానికి వెంటనే జవాబు రావడం చాలా ఆశ్చర్యపరిచిందామెను.

చలపతిరావుగారూ!

నమస్తే. మీ ఉత్తరం చేరింది. కానుక నచ్చినందుకు కృతజ్ఞతలు. కేవలం నచ్చిందని కాక, ఎందుకు నచ్చిందో సవివరంగా రాసారు. అలాంటి సునిశిత విశ్లేషణలు రచయితలకు చాలా ఎంకరేజింగ్‌గా ఉంటాయి. మరొక్కసారి థాంక్స్

మై బెస్ట్ విషెస్

తరుణ్.

చాలా చిన్నదీ 'పొడి'గానూ ఉన్నా, ఆ ఉత్తరాన్ని వందలసార్లు చదివింది వర్ష! మళ్ళీ అతనికి ఇంకో లెటర్ రాసింది-చలపతిరావ్ పేరుతోనే. దానికీ బదులొచ్చింది... 'కొత్త స్నేహితుల్ని పొందలేకపోతే మనకసలు ఆర్ట్ ఆఫ్ లివింగ్ తెలీనట్టు లెక్క! మీతో స్నేహం నాకో వరమవ్వబోతోందేమో. థాంక్స్ ఫర్ యువర్ లెటర్' అంటూ అతనిచ్చిన జవాబుతో అతనిపై ఇష్టం ఏర్పడింది వర్షలో. అలా ఉత్తరాల పరంపర ఏడాదిపాటు కొనసాగింది, 'చలపతిరావ్', తరుణ్‌ల మధ్య. ఆ ఏడాది కాలంలో అతనివి పది కథలు అచ్చయ్యాయి వివిధ పత్రికల్లో. అవన్నీ వర్షకు విపరీతంగా నచ్చాయి.

ఒక రోజున హఠాత్తుగా అతను పని చేసే ఆఫీస్‌కి వచ్చేసింది వర్ష. ''మీరు..?'' అంటూ అతను ప్రశ్నిస్తే, నవ్వునాపుకుంటూ, ''చలపతిరావ్‌ని'' అని చెప్పింది!!

అతను నమ్మశక్యం కానట్లు ఆమెవైపే చూస్తుండిపోయాడు. ఆ తీయటి షాక్ నుండి బయటపడ్డానికి చాలా సమయమే పట్టిందతనికి.

''మి.. మీరా నాకిన్నాళ్ళూ ఉత్తరాలు రాసింది? మైగాడ్..!'' అన్నాడు ఆశ్చర్యంలోంచి బయటపడలేకపోతూనే!

తర్వాత పెళ్ళిలో, వర్ష మెడలో తాళి బొట్టు కడ్తూ, ఆమె మెడ వెనక భాగాన్ని మృదువుగా గిల్లి, మెల్లిగా చెప్పాడు. ''చలపతిరావంటే అప్సరసలాంటి ఈ అందమైన అమ్మాయేనని నాకు ముందే తెల్సు'' ఈసారి ఆశ్చర్యపడటం వర్ష వంతైంది. అతను కొంటెగా కన్నుగీటి, ''మరీ అంత ఆశ్చర్యపోకు. ఊరికే చెప్పానలా! 'ఊహించని మలుపుల్ని' కథల్లో క్రియేట్ చేసే అలవాటు కదా..'' అన్నాడు. అయినా ఆమెలో సన్నని ఓ అనుమానం. పెళ్ళై నాలుగేళ్ళైనా అదలా ఉంటూనే ఉంది.

ఆ అనుమానం కాదు ఇప్పుడామె సమస్య. అతని అనురాగమే ఓ సమస్యై కూర్చుంది!!



## 'ప్రియ'బంధం


కొంతమంది తారల ఆఫర్స్ ఒక్కసారిగా తలక్రిందులవుతుంటాయి. దర్శకుడు హరీ బవేజా కొత్త చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తుందనుకున్న అందాలభామ కరీనాకపూర్ ఏం జరిగిందో ఏమో గానీ ఆ ప్రాజెక్టు నుంచి వైదొలగడంతో ప్రియాంకాచోప్రా తెరమీదికి వచ్చింది.

అదెలాగంటే- అతనికి (నిద్రను మినహాయించి) ఇరవై నాలుగ్గంటలూ ఆమె ధ్యాసే! జీవితంలో స్త్రీకి పురుషుడి ద్వారా ఎంత 'స్వీట్‌నెస్' అందగలదో అంతా అతనామెకందిస్తాడు. ప్రతి క్షణాన్నీ ఆమెను సంతోషపెట్టడం కోసమే వినియోగించాలనే ఒక పిచ్చి! ప్రేమ, లాలన, సున్నితత్వం, నిండిన తీయని మాటల్తో ఎప్పుడూ ఆమెను మురిపించాలన్న తపన. ఆమెపట్ల ప్రేమెంతుందో అంతకు ఎన్నో రెట్ల అధికంగా రొమాన్సూనూ!

నిరంతర రసగోదావరి ఈతల్లో మునిగితేలాలన్న తపన. అతన్లో ఆ 'భార్యమోజు' ఎంత అధికంగా ప్రబలిపోతోందంటే, ప్రపంచంలో ఇంక దేనిమీదా ఆసక్తిలేనట్టు, 'ఆమే' తన లోకం అయిపోయిందతనికి. ఏ భర్తయినా భార్యకిచ్చే గొప్పకానుక, అతని అన్‌డివైడెడ్ అటెన్షనట. కానీ అదే ఆమెకు ఓ సమస్యలా మారింది. పిల్లలు పుడ్తే, తన ధ్యాస ఆ పిల్లల మీదకెక్కడ మళ్ళించవలసి వస్తుందోనని, 'అప్పుడే వద్దు వర్షా, కొన్నేళ్ళు ఆగుదాం' అంటూ ఇన్నేళ్ళూ 'పద్ధతులు' కూడా పాటించాడు.

ఇది ఆమెమీద అతనికున్న పిచ్చి ఇష్టానికి పరాకాష్ట. ఇదంతా ఓ సమస్యలా ఆమెకెందుకనిపిస్తుందంటే, అసలతనంటే ఆమెకు ఇష్టం కలగడా

# రచయిత పరిచయం



"బుర్ర నిండా క్రియేటివిటీ ఉన్నా బద్ధకం వలన 70-75 కథలూ, 7 నవలలు మించి ఎక్కువ రాయలేకపోయానని కొంచెం బాధ. 'భూమి'లో ఇంతకుముందు 'మ్యూజిక్ ఆఫ్ లవ్' సీరియల్ ప్రచురితమైనప్పటి సంతోషం కంటే ఈ 'ఈ వర్షం సాక్షిగా...' బహుమతి పొందడం వలన లభించిన సంతోషం ఎక్కువనిపిస్తోందెందుకో! ఎంత గొప్ప(?)గా రాసినా ఇంకా 'దేరీజ్ రూమ్ ఫర్ ఇంప్రూవ్‌మెంట్' అన్నది ఎప్పుడూ మనను నంటిపెట్టుకుని ఉండే ఆలోచన! 'కఠినమైన కాంపిటీషన్'లో విజేతగా నిలవడంలోని ఆనందాన్ని అందించిన ఎడిటర్‌గార్కి కృతజ్ఞతాభివందనాలు. ఆంధ్రభూమి 30 వసంతాల్ని విరబూసిన సందర్భంగా శుభాకాంక్షలు.

**-గుమ్మడి రవీంద్రనాథ్**
సీనియర్ బ్రాంచి మేనేజర్
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, రామ మందిరం రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2.
ఫోన్: 9866041012

నికి మొదటి కారణం... అతన్లోని రచనాశక్తి. అతన్లోని ఆ భావుకత. కానీ పెళ్లైన తర్వాత, ఆమె ధ్యాసలోపడి ఒక్క కథ కూడా రాయలేదు!

ఇదీ ఆమె భరించలేకపోతోంది. ఎంత చెప్పినా వినడం లేదతను. ''నువ్వే నా కథవీ, నవలవీ అన్నీ'' అంటూ బుగ్గల్ని ముద్దాడేస్తాడు.

అతన్తో తిరిగి కలం పట్టించి, లోపలున్న కథకుడ్ని నిద్ర లేపేదెలా? వర్ష చాలా తీవ్రంగా ఆలోచిస్తోంది.

వర్ష అలా ఆలోచిస్తుండగానే సెల్‌ఫోన్‌లో మెసేజ్ వచ్చిన బీప్ శబ్దం వినిపించింది. ఫోన్ తీసి ఆ మెసేజ్ చదివింది వర్ష.

*"LOVE IS NOT FINDING SOMEONE TO LIVE WITH. IT IS FINDING SOMEONE YOU CAN'T LIVE WITHOUT. I L U. -TARUN'*

వర్ష పెదాలు పూలై విరిశాయి ఆ సందేశం చదివాక. ఇదీ అతని వరస! ఇలా ఎప్పుడూ వర్ష గురించిన ఆలోచనలతోనే గడిపేస్తూ ఉంటాడు. కొన్నాళ్ళ క్రితం ఒకసారి, ఆమె తల దువ్వుకుంటుండగా దువ్వెనలో చిక్కుకున్న ఒక వెంట్రుకని భద్రంగా దాచుకున్నాడు. అదామె గమనించి నవ్వుకుంది. నాలుగు నెలల తర్వాత, ఒక ఉంగరం తెచ్చి చూపించాడామెకు. ''బావుంది మీ వేలుకి. ఎప్పుడు కొన్నారు? నాకు చెప్పకుండా ఒక్కరే కొనేశారే?'' అని ఆమె అడిగింది.

దానికతను నవ్వి, ఆమెను ఒడిలో కూర్చోబెట్టుకుని చెప్పాడు. ''ఇది మామూలు రింగ్ కాదు వర్షా. మనిద్దరం కల్సి లేనప్పుడు కూడా నువ్వు నా చెంతనే ఉన్నావన్న ఫీలింగ్ కలిగించే రింగ్. నీ తల వెంట్రుకలోని డి.ఎన్.ఏ. ఈ ఉంగరంలో ఉంది!'' ఆ మాట వినగానే ఓ క్షణం గుండె గొంతులో కదలాడినట్లయింది వర్షకి.

★ ★ ★

రాత్రి ఏడున్నరకి ఆఫీస్ నుండి ఇంటికి వచ్చాడు తరుణ్. రావడంతోనే, ఆమె జడలోని పూలని ముద్దాడి, ''నా లెటర్ చేరిందా?'' అనడిగాడు. ''ఉ'' అంది వర్ష నవ్వుతూ.

''నాకు తెలిసిన ఓ కొరియర్ ఆఫీస్‌కి ఫోన్ చేసి గంటలోగా డెలివర్ చేయాలి అని చెప్పి పంపాను నీకు''

''.....''

''ఏంటీ ఏం మాట్లాడవ్? నా లెటర్ నచ్చలేదా?''

''అదేం లేదు. బెంగాలీ ఎప్పుడు నేర్చుకున్నారా అని ఆలోచిస్తున్నా''

''ఓ... అదా! బెంగాలీనే కాదు, అస్సామీ, కన్నడ, గుజరాతీ, మలయాళం కూడా వొచ్చు. ఆ ఒక్క వాక్యం వరకూ'' అంటూ గబ గబ యాభై లక్షల సూక్ష్మజీవుల్ని ఆమెకు సరఫరా చేసేందుకు ఉపక్రమిస్తుంటే, ఆమె కంగారుగా ముఖం తిప్పేసుకుని, ''ఇప్పుడా ఫ్రెంచ్ కిస్‌ల ప్రోగ్రాం వద్దు బాబు. ముందు మీరు స్నానం చేసి రండి'' అంది.

''ఎస్సెమ్మెస్ చూసావా?''

''ఆ...ఆఫీస్‌లో ఉన్నప్పుడు కూడా భార్య మీద ప్రేమ ఒలకబోసే పనులను కాస్త కంట్రోల్ చేసుకోవాలి. ఆఫీసుల్లో రహస్య కెమేరాలుంటాయి''

''మా ఆఫీస్‌లో అలాంటివేం లేవ్‌లే. అన్నట్టు కెమెరా అంటే గుర్తొచ్చింది. ఈరోజు మాంచి మూవీ చూద్దాం మనం'' అన్నాడు కన్నుగీటుతూ.

బయట వాతావరణం ముసురుపట్టి ఉంది. చల్లనిగాలులు వీస్తున్నాయి. ఏ క్షణాన్నైనా వర్షం పడేలా ఉంది. ఆ విషయాన్ని గుర్తించింది వర్ష. ఆకాశంలోలాగానే, తళుక్కున ఓ మెరుపు మెరిసింది మనసులో. రాత్రి తొమ్మిదిన్నరకి వీసీడీ ప్లేయర్‌లో సీడీ ఒకటి పెట్టి ఆన్ చేసాడు తరుణ్. గోధుమరంగు లాల్చీ పైజమా ధరించి ఉన్నాడతను. నల్లటి చీరలో ఆమె. చీర నలుపుకి కాంట్రాస్ట్‌గా తల్లో మల్లెలు ఆ మల్లెలతో పోటీపడేంత కాంతి ధారలు కురిసే శరీరపు లావణ్యం.

''గాడ్! ఈ బ్లాక్ చీరలో నువ్ చాలా టెంప్టింగ్‌గా ఉన్నావ్ వర్షా. ఇది కట్టుకుని, నన్ను ఎగ్జైట్‌మెంట్ టు ది పవరాఫ్ ఎగ్జైట్‌మెంట్‌కి గురిచేస్తున్నావ్'' అన్నాడు.

''ఏం సినిమా?'' అడిగింది టీవీ వైపు దృష్టిసారించి.


''శుభలగ్నం''

''ఆమనీ జగపతిబాబులదా?''

అతను మాట్లాడలేదు. ఆమెకు కొద్దిగా సందేహమొచ్చింది. అదేదో అడల్ట్స్ మూవీ ఏమోనని. టీవీ తెరమీద సినిమా మొదలైంది. తెరమీద శుభలగ్నం హీరోయిన్ ఆమని కనిపించలేదు. ఆమె అనుమానం అధికం కాసాగింది. చాలా చిత్రంగా..వర్షే కనిపిస్తోంది టీవీలో! ఆశ్చర్యంతో ఆమె పెద్ద పెద్ద కళ్ళు ఇంకా పెద్దవయ్యాయి. అప్పుడతని స్వరం వినిపించింది. ''మన శుభలగ్నం అది. నాలుగేళ్ళ క్రిందటి నిన్నులా చూడాలనిపించింది నాకెందుకో. దాన్ని చూస్తూ..'' అంటూ అర్థోక్తిలో ఆపాడు. ఆమె చాలా థ్రిల్ అయింది. అది వాళ్ళ పెళ్లి సీడీ!

ఆనాటి ముచ్చట్లు నెమరువేసుకుంటూ వాళ్ళ వివాహమహోత్సవాన్ని చూసారు ఇద్దరూ. తర్వాత అతను టీవీ ఆఫ్ చేసాడు. ''ఇంక ఇప్పుడు ఆన్ చేయవలసింది కోర్కెల్ని'' అంటూ భార్యని గాఢంగా కౌగిలించుకున్నాడు. సరిగ్గా అప్పుడు మొదలైంది వర్షం.

''నా కౌగిలికి నీతోబాటు బయట ఆకాశం కూడా కరిగిపోయినట్టుంది చూడు. వర్షం మొదలైంది'' అన్నాడు. ఆమె ఏమీ మాట్లాడలేదు. ''అబ్బ! నీ బాడీ నుండి ఏదో కమ్మని పరిమళం వస్తుంటుంది వర్షా. అది ఏ సోప్స్ లోనూ, సెంట్స్‌లోనూ దొరకనిది.



ఏదైనా టెక్నాలజీతో ఆ పరిమళాన్ని, ఒక బోటిల్ లోకి పట్టే పద్ధతుంటే ఎంత బావుణ్ణు. హాయిగా ఆఫీస్‌లో ఉన్నప్పుడు కూడా నిన్ను 'శ్వాసి'స్తూ ఉండొచ్చు'' అన్నాడు ఆమె మెడఒంపులో పెదవు ల్నుంచి.

''కాస్త ఉండు తరుణ్'' అని భర్త కౌగిలి నుండి విడివడి ఆ గది నుండి బయటకు నడిచింది.

''ఎక్కడికి?'' అతనడిగాడు.

ఇప్పుడే వస్తానన్నట్టుగా చేత్తో చూపింది సంజ్ఞగా. 'పాలల్లో తోడుపోయడమో, గ్యాస్ సిలిండర్ నాబ్ కట్టేయడమో మర్చిపోయి ఉంటుంది' అనుకున్నాడు అతను.

## కొయినా కొత్త మిత్రుడు?

**గ్లామరస్ గాళ్ కొయినా మిత్రాకి ఇప్పుడు కొత్త మిత్రుడితో దోస్తీ మొదలైందని చెవులు కొరుక్కుంటున్నారు బాలీవుడ్ సినీ జనాలు. ఆ కొత్త దోస్త్ ఎవరో కాదు... యువ హీరో రితేష్ దేశ్‌ముఖ్. ఈమధ్య రితేష్ అంటే బోల్డు ఇంట్రెస్ట్ కనబరుస్తూ కబుర్లు చెప్తోం దిట కొయినా. అంతే కాదు, పార్టీల్లో గట్రా అతనితో తరుచూ కనిపిస్తూ తన 'స్నేహాన్ని' చాటుతోందిట. ఇదంతా కేవలం పబ్లిసిటీ కోసమేలెండి అని కొట్టిపారేస్తున్నారు కొంత మంది.**

మూడు నిమిషాల తర్వాత వర్ష లోపలికి వచ్చింది. ఆమెను చూడ్డంతోనే ఆశ్చర్యంతో కళ్ళు విప్పారాయి అతనికి. బయట జోరున కురుస్తున్న వర్షంలో నిలబడి పూర్తిగా తడిసిపోయి ఆ తడి దుస్తుల్తోనే గదిలోకి వచ్చేసింది వర్ష! ఈ పరిణామం అతడేమాత్రం ఊహించనిది!!

ఆమెకు తెలుసు, అతనికి వర్ష అంటేనే కాక వర్షం అన్నా ఇష్టం అని. వర్షపు చినుకూ, వర్షపు చలీ, ఉరుమూ మెరుపూ ఇవన్నీ మహా రొమాంటిక్ అంటుంటాడెప్పుడూ. వీటికంటే, తడిచీరలోని సెక్సీదనం అంటే మరింత ఇష్టం. ఆ తడిసిన సౌందర్యం కనులకెంత విందో, మనసుకెంత మధుర భావాన్నిస్తుందో శరీరానికంత కోరికను రగిలిస్తుంది. మహోధృత కడలికెరటం లాంటి ఆ కోరికను అడ్డుకోవడం అసాధ్యం. అతడినలా తారాస్థాయిలో ఉద్వేగపరచాలనే అలా వర్షంలో తడిసి వచ్చింది వర్ష.

గోడవారగా నిలబడి అతన్నే చూస్తోంది ఆహ్వానపత్రికలా. పౌర్ణమిచంద్రుడు లాంటి నుదుటిపైన దీపకళికలాంటి బొట్టుతో ముగ్ధమనోహరంగా ఉంది వర్ష. మరీ సన్నగా కాకుండా కాస్త 'బొద్దు'గా ఉన్న ఎర్రటి అరుణాధరాలు. బ్రహ్మ శిల్ప చాతురిని చాటిచెప్పేలా సన్నని కొనదేలిన సంపెంగ ముక్కు, వేయి వేణువుల మధుర మంజులనాదాన్ని ఘనీభవింపజేసినట్లు గుండ్రటి ఆకృతినద్దినట్టు వర్షం. చెదిరిన పైటంచు నుండి బహిర్గతమయ్యే బ్లౌజులోని ఆ 'నిండుదనం' ఎలాంటి నిగ్రహాన్నైనా పటాపంచలు చేసేట్టు ఉంది.

బ్లౌజు పలుచదనంలోంచి లీలగా కనిపించే బ్రా స్ట్రాప్ కూడా కోటి వసంతాల ఆహ్లాదంలా ఉంది.

గులాబీరేకుల్లాంటి రంగులో నున్నగా మెరిసే సన్నని తొడిమలాంటి నడుము. వెన్నెల కాంతినే మానవశరీరంగా మార్చినట్లనిపించే స్నోమార్బుల్ కడుపుభాగం, వాన తడికి మరింత నున్నగా కనిపిస్తోంది. కుచ్చిళ్ళు పావు భాగం కప్పేసిన నాభి, విరిసిన నందివర్ధనంలా నవనవల్ని కురిపిస్తోంది. మొత్తం ఆమె తనువే సౌందర్య ధనువులా, స్త్రీత్వానికి రూపానువాదంలా ఉంది!!

తరుణ్ ఆమెలోని కనిపించే అందాల్ని చూస్తూ, కనిపించక దాక్కున్న అందాల్ని ఊహిస్తూ ఆవేశంగా ఆమె దగ్గరకు వెళ్ళాడు.

మహాకావ్యంలా సాగబోయే ఓ మధుర సంగమానికి తెరలేపుతున్నట్టుగా ఆకాశం ఉరిమింది. కోరికలకు 'కీ' ఇస్తున్నదానిలా మరింత జోరుగా కురుస్తోంది వర్షం!

ఆ క్షణంలో అతడు పూర్తిగా లోడైన తుపాకీలా ఉన్నాడు. అతన్ని కోసేస్తున్న కత్తిలా ఉంది ఆమె సౌందర్యం. ట్రిగ్గర్ నొక్కగానే వెలువడే బుల్లెట్‌లా, అతడామెను గట్టిగా కౌగిట బంధించబోయాడు. చాలా అనూహ్యంగా, ఆమె అ..త..డ్ని..ప..క్క..కు..తో..సే..సిం..ది!


అతడు నిర్ఘాంతపోయాడు!

''నీతో కొంచెం మాట్లాడాలి తరుణ్'' అంది వర్ష.

''...తర్వాత'' అన్నాడు తిరిగి దగ్గరకు వస్తూ.

''తర్వాత కాదు. ఇప్పుడే. నువ్వలా బెడ్‌మీద కూర్చో. నేను 'ఇలా'గే నీకెదురుగా నిలబడి ఉంటాను''

అతను కూర్చుని ''ఏంటో త్వరగా చెప్పు'' అన్నాడు కొంచెం ఆత్రుత, కొంచెం విసుగూ కలిపి. ఎలా ప్రారంభించాలా అన్నట్టు ఆమె ఓ క్షణం ఆగి, చెప్పసాగింది.



''నువ్వెలా ఉంటావో చూడకుండానే నేన్నిన్ను ప్రేమించానని నీకు తెల్సుకదా తరుణ్. నీలోని రచయితని నేనిష్టపడ్డాను మొదట. నీలోని ఆ క్రియేటివ్ స్కిల్ నాకు నచ్చింది. మన పెళ్ళయ్యాక నువ్ దాన్ని పూర్తిగా వదిలేశావ్. నాకది నచ్చడం లేదు. నువ్ రాయాలి. మంచి రచయితగా ఎదగాలి. ఆ కీర్తి నేను చూడాలి. నీ భార్యగా నాకదొక ఈగోగ్రాటిఫికేషనే అనుకో. ఇంకేదైనా అనుకో. నా పిచ్చిలో పడి నీలోని సృజనాత్మకతనూ, ఒక కళనూ వదిలేయడం నాకేమాత్రం నచ్చడం లేదు. నా పట్ల ప్రేమ కురిపించడమే సృజనాత్మకత కాదు. రొమాన్స్‌లో స్కిల్‌ఫుల్‌గా ఉండటమే కళ కాదు. అదే మొత్తం జీవితం కాకూడదు. అన్నీ ఉండాలి. తొలిగా నాకు నీపట్ల 'ఫస్ట్ ఇంప్రెషన్' కలిగింది నువ్వో మంచి రచయితవనే. ఆ 'ఫస్ట్‌ఇంప్రెషన్' చెరిగిపోకూడదు. నువ్ ఈరోజునుండే రచన ప్రారంభించాలి. దివ్యప్రభ వీక్లీలో కథల పోటీ ప్రకటించారు. ఆ పోటీకి నువ్వో కథ పంపాలి. అది జరిగే వరకూ నేనిలా నిన్ను 'వేధిస్తూ'నే ఉంటాను'' అంటూ తన తడిచీరవైపు చూపించింది.

నిరుత్తరుడయ్యాడు తరుణ్. ఒక షాక్ లాంటిది శరీరాన్నీ, మనసునీ కుదిపివే

సింది. ఆమె వర్షంలో ఎందుకలా తడిసి వచ్చిందో అర్థమైంది. అయినా, ''వే..వే..వేధించడమంటే?'' అనడిగాడు క్లారిటీ కోసం!

''వర్షంలో తడిసిన నన్ను చూసి, ఏ..మీ..చే..య..కుం..డా, నిగ్రహంగా ఉండటం అనేది నీ విషయంలో ఎంత కఠినమైన శిక్షో నాకు తెల్సు'' అంది.

ఆమె 'కుట్ర' స్పష్టంగా అర్థమైపోయింది.

రెండు నిమిషాలు అతను మౌనంగా ఉండిపోయాడు. తర్వాత చెప్పాడు. ''ఇప్పటికిప్పుడు కథ రాయమంటే ఎలా కుదుర్తుంది వర్షా? అదేమైనా పిండి కలిపి బజ్జీలు వేయడమా! మనసులోంచి ఆలోచన పుట్టాలి. అది ఒక్కో సన్నివేశంగా డెవలప్ అవ్వాలి. అదొక మెంటల్ ప్రోసెస్''

''నాకు తెల్సు. అదే తమరు ప్రారంభించాలి'' అంది వర్ష స్థిరంగా, తడిబట్టల్లో నానుతూనే.

ఎక్కడో పిడుగుపడ్డట్టుగా ఆకాశం పెద్దగా ఉరిమింది. వాన ఉధృతి ఇంకా పెరుగుతోంది.

వర్షం చినుకుల సవ్వడి తప్ప మరో శబ్దం లేదక్కడ. ఆమె అతడినలా దూరంగా ఉంచేయకుంటే ఈపాటికి అక్కడ తీయటి గుసగుసలతో కూడిన 'మరో మధురశబ్దం' వినిపిస్తూ ఉండి ఉండేది.

చాలా నిమిషాలు మౌనంగా ఉండిపోయాడు తరుణ్. ఆ తర్వాత పెదవి విప్పి చెప్పాడు. ''వర్షా! తడిసిన చీరలో నిన్నిలా చూస్తూ ఏమీ చేయలేని అశక్తుడినై ఉండటం అన్నది నిజంగా కఠినాతికఠినమైన శిక్షే నాకు. నా హోర్మోన్ల సాక్షిగా ఒప్పుకుంటాను. ఆ శిక్ష గురించి కాదుగానీ, నేను రాస్తాను. నేను రాయడం అన్నదానికి నువ్వింత ప్రాముఖ్యత ఇస్తున్నావని తెలిసిన తర్వాత రాయకుండా ఉండలేను కూడా! ఆ పని కూడా నిన్ను 'ప్రేమించడంలో భాగం'గా అనుకుంటే, అది చాలా సులువైన సంగతే నాకు. అసలా స్ఫూహే నాకు శక్తినీ, ఇన్స్పిరేషన్నీ ఇస్తుంది. దీన్ని నా 'నీమీది పిచ్చి'లో లెక్కవేసుకుంటాను. కథల పోటీకి ఆఖరి తేదీ ఎప్పుడు?''

ఆమె ఆ తేదీని చెప్పింది. అతను తలపంకించాడు. ''వర్షా!...'' చాలా స్థిరమైన గొంతుతో చెప్పాడు. ''నా ఎదుగుదలనీ, నా కీర్తినీ చూడాలన్నావ్. చూస్తావ్! ఈ వర్షం సాక్షిగా చెప్తున్నానిది. అంతేకాదు నాకు నీమీదున్న ప్రేమను 'భాగహారం' చేసేస్తారన్న భయంతో ఇన్నాళ్ళూ పిల్లల్ని కూడా వద్దనుకుంటూ వచ్చాను, నువ్వెంత చెప్తున్నా వినకుండా. ఈ 'వినకపోవడం' అన్నది నీమీద ప్రేమతోనే కదా అని సర్దిచెప్పుకుంటుండేవాడ్ని. కానీ ఆ 'భాగహారం'లోనే మల్టిప్లికేషనూ ఇమిడి ఉంటుందని ఇప్పుడనిపిస్తోంది!''

వర్ష భర్త వంక సంభ్రమంగా చూస్తోంది. వర్షం ఇంకా కురుస్తూనే ఉంది.

★ ★ ★

రెండే రెండు రోజుల్లో కథని పూర్తి చేసాడు తరుణ్. రాతలో 8 పేజీలు వచ్చింది. ఆ కథకు 'తొలి భాగహారం' అని పేరు పెట్టి పత్రికకు పంపాడు.

రెండు నెలల తర్వాత ఆ పోటీ ఫలితాలు వెలువడ్డాయ్. ఫలితాలు ప్రచురించిన పేజీని ఆత్రుతగా తిప్పి చూసింది వర్ష. ఊపిరి కొద్దిక్షణాలు ఆగింది. ప్రథమ బహుమతి అన్న చోట 'తొలిభాగహారం' లేదు!! ఆమె నిస్పృహ చెందింది. ఆ తర్వాత రెండు మూడు లైన్ల క్రింద చదివింది. మొదట ప్రకటించిన విధంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో బాటు, మరో 'ప్రత్యేక బహుమతి'ని కూడా అందిస్తున్నాం. ఆ ప్రత్యేక బహుమతికర్హమైందిగా ఎన్నుకున్న కథ... 'తొలిభాగహారం'

దాన్ని చదవగానే పట్టరాని ఆనందం ఆమె హృదయాన్ని ఆసాంతం అలుముకుంది. మరుక్షణం, ఆ కథ ప్రక్కన రచయిత పేరు చదవగానే ఉలిక్కిపడింది.

'తరుణ్' అని లేదక్కడ! వొంట్లోని రక్తమంతా ఒకేసారి హృదయంలోకి ప్రసరించినట్టు ఉద్విగ్నభరితంగా మారిపోయింది ఆమె మనసు. తరుణ్ పేరుకు బదులు 'వర్ష' అని ఉంది!!

చటుక్కున తలెత్తి భర్త కళ్ళల్లోకి చూసింది. అతను చిరునవ్వు నవ్వుతూ ''ఇకనుండి నీ పేరుతోనే రాస్తాను మై స్వీట్ హార్ట్'' అంటున్నాడు. ''నీ పేరుతో రాస్తున్నాను అన్న భావనే చాలు అంతులేని ఉత్సాహాన్ని నాలో నింపేస్తుంది'' అతని స్వరం ఆర్తిగా పలికింది. ఓ చిరుభాష్పకణం ఆమె కనుకొలకుల్లో లీలగా కదిలింది. చటుక్కున అతడ్ని కౌగిలించుకుంది. అతని పెదవుల్ని స్పృశించింది. దాన్నతడు మహదవకాశంగా మలచుకున్నాడు. ఆ మెత్తని స్పర్శని 180 సెకన్ల పాటు సాగిన ఫ్రెంచ్ ముద్దుగా మార్చేసాడు! ఆ కమ్మని యాభై లక్షల సూక్ష్మజీవుల సరఫరాలో ప్రేమ, లాలన, ఇష్టం, ఆర్తి అనురాగం అన్నీ కలగలసి ఉన్నాయ్. ఆ ముద్దు ముగిసినా కౌగిలలాగే కొనసాగుతోంది. ఆమె పాదాలు ఓ వైపు ధారితీసాయ్. అతనివీ ఆ వైపే కదిలాయ్. బెడ్రూమ్కేమో అనుకున్నాడతను. కానీ ఆ దారి బాత్రూమ్వైపు అని వెన్వెంటనే అర్థమైందతనికి. విశాలమైన 'గ్లామర్రూమ్'లాంటి ఆ బాత్రూమ్కి చేరుకోగానే, ఆమె చేయి తలుపుని బోల్టు చేసింది. ఆ తర్వాత అది, షవర్ తాలూకు నాబ్ని తిప్పింది. జిల్లుమనే చల్లని నీటి జల్లులు ఆ శరీరాన్ని వాటినంటిపెట్టుకున్న వస్త్రాల్ని పూర్తిగా తడిపివేశాయి!

''అయామ్ సో లక్కీ దట్ యు ఆర్ మై హజ్బెండ్ తరుణ్'' అంది వర్ష అతని చెవిలో గుసగుసగా.

''అవున్నిజమే..'' అతను వెంటనే అన్నాడు. ''...ఎందుకంటే కథల పోటీల్లో ప్రత్యేక బహుమతే వచ్చింది. కానీ రొమాన్సు పోటీల్లో అయితే గోల్డ్మెడల్నే సంపాదించేసే 'శక్తీ', 'స్కిల్లూ' రెండూ నాకున్నాయిగా!''

''ఛీ'' అంది వర్ష సిగ్గుగా.

''నీ 'డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.షవర్స్ డాట్ కామ్'లో విహరిస్తానిక..'' అంటూ అతను చెలరేగిపోతుంటే, ఆమె అడ్డు చెప్పలేదు!

★ ★ ★

## ఉపసంహారం:

మూడేళ్ళు గడిచాయి.

రెండేళ్ళ వయసున్న బాబుకి తండ్రి కావడంతో బాటు పాపులర్ రచయితగా కూడా మారాడు తరుణ్. టెలివిజన్ ఛానెల్స్ ప్రభావాన్ని ఎదుర్కొంటూ కూడా, రచయితగా తనకో విశిష్టస్థానాన్ని సంపాదించుకున్నాడు. అతను ఈమధ్యన రాసిన 'రెండు జీవితాలు' అనే నవలకి పాతిక లక్షల రాయల్టీ లభించడం అతనెంత కీర్తినార్జించాడో చెప్తుంది. ఆ నవల ఆంగ్లంలోకి కూడా అనువించబడటం అతనెంత గొప్ప రచయితయ్యాడో తెలుపుతుంది.

ఒకరోజు రాత్రి ఎనిమిది గంటలప్పుడు,

కొడుకుని ఒళ్ళో కూర్చోబెట్టుకునే, రైటింగ్ ప్యాడ్ మీద కథ రాస్తున్నాడు తరుణ్.

ఆ దృశ్యాన్ని చూసిన వర్ష ''ఏవండోయ్ శ్రీవారూ! తమరు నా గురించి పట్టించుకునేదేం లేదా? మీ కొడుకూ మీ కథలూ ఇంతేనా ఎప్పుడూ?'' అంది కాస్త ఉక్రోషంగా.

''మరప్పుడు నాకా 'తడి..షాక్ ట్రీట్మెంట్' ఎందుకిచ్చావ్?'' అన్నాడు.

''పొరబాటైపోయింది బాబూ'' అంది వర్ష చెంపలేసుకుంటూ, బుంగమూతి పెట్టి. అది చూసి, రాయడం ఆపేసి ''అదేం లేదు లేవోయ్! రచనా, బాబూ, నువ్వూ! మీ ముగ్గురూ నాకు సమానమే'' అన్నాడు.

ఆ మాట ఆమె మరింత ఉక్రోషపడేలా చేసింది.

''అవునా? ముగ్గురమూ సమానమేనా?'' అనడిగింది.

''అవును, ముగ్గురూ సమానమే. కాకపోతే, తడిచీరలో మహాద్భుతంగా ఉండే నా ప్రియమైన 'చలపతిరావ్' కాస్త ఎక్కువ సమానం!'' అన్నాడు తరుణ్.

ఆమె గులాబీ బుగ్గల్లో పూలు విరిసాయి. సంతృప్తిగా నవ్వింది. అతడన్న మాట అక్షరాలా నిజమన్నట్టూ, దానికి మేం సాక్ష్యమన్నట్టూ, బయట వర్షం మొదలైంది... ఉన్నట్టుండి!

★